# ప్రజాస్వామ్య స్థాపనకు ప్రథమ ప్రయత్నం.. సాయుధ పోరాటం

(అక్టోబర్ 07 తరువాయి)

**59. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. తొలితెలుగు టాకీ చిత్రం భక్త ప్రహ్లాద
2. చందాల కేశవదాసు శ్రీకృష్ణ తులాభారం నాటకంలో రచించిన భలే మంచి చౌక బేరం, ఇది సమయం మించినన్ దొరుకదు అనే పాట ప్రఖ్యాతి గాంచింది.

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : సి**

**వివరణ –** తొలి తెలుగు టాకీ చిత్రం అయిన భక్త ప్రహ్లాదలో దర్శకుడు హెచ్ఎం రెడ్డి కోరిక మేరకు తనయా ఇటులన్ తగదురా బాలకా అనే తొలి తెలుగు చలనచిత్ర గీతాన్ని రచించాడు.
⏩ భక్త ప్రహ్లాద, కనక తార, రాధాకృష్ణ, తులాభారం, సతీసక్కుబాయి, లంకాదహనం వంటి సినిమాలకు పాటలు రాశాడు.
⏩ శ్రీకృష్ణ తులాభారం నాటకంలో రచించిన భలే మంచి చౌక బేరం, ఇది సమయం మించినన్ దొరుకదు అనే పాట ప్రఖ్యాతిచెందింది.

**60. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. టబు 1980లో బజార్ అనే చిత్రంలో బాలనటిగా పాత్ర పోషించింది.
2. టబు కథానాయికగా మొదటిసారి 'రూప్ కి రాణీ చోరోం క రాజా'లో నటించింది.
3. తెలుగులో మొదటి సినిమా కూలీ నెంబర్ 1 (1987), మాచిస్ చిత్రంలో టబు ఉత్తమ నటిగా జాతీయ పురస్కారాన్ని అందుకుంది
4. భారత ప్రభుత్వం టబును పద్మశ్రీతో సత్కరించింది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1, 2 సరైనది బి) 2, 4 సరైనది
సి) 3 సరైనవి డి) 1, 2, 3, 4

**జవాబు : డి**


**వివరణ –** టబు (తబుస్సుమ్ హష్మి) 1971లో హైదరాబాద్‌లో జన్మించింది. 1980లో బజార్ అనే చిత్రంలో బాలనటిగా నటించింది. టబు తొలిసారి కథానాయికగా 'రూప్ కి రాణీ చోరోం క రాజా' లో నటించింది.
⏩ తెలుగులో మొదటి సినిమా కూలీ నెంబర్ 1 (1987 దగ్గుబాటి వెంకటేష్ హీరో), మాచిస్ చిత్రం ఉత్తమ నటిగా టబుకి జాతీయ పురస్కారాన్ని తెచ్చిపెట్టింది.
⏩ టబు నటించిన 'చీనీకమ్' కూడా అంతర్జాతీయ స్థాయిలో ఆదరణ పొందింది. భారత ప్రభుత్వం పద్మశ్రీతో సత్కరించింది.

**61. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 1974లో షబానా అజ్మీ నటించిన పరిణయ్ అనే హిందీ చిత్రానికి నర్గీస్ దత్ ఉత్తమ జాతీయ సమైక్యత చిత్రంగా ఎంపికైంది
2. విజయశాంతి 1996లో దీపామెహతా నిర్మించిన ఫైర్ సినిమాలో లెస్బియన్ పాత్రలో నటించింది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : ఎ**

**వివరణ –** షబానా అజ్మీ
ఈమె 1950, సెప్టెంబర్ 18న హైదరాబాద్‌లో జన్మించింది. ఈమె నటించిన మొదటి సినిమా అంకుర్(1974).
⏩ 1977లో కాంగ్రెస్ పార్టీ ఈమెకు రాజ్యసభ సభ్యత్వాన్ని ఇచ్చింది. పాపులేషన్ ఫండ్‌కి గుడ్‌విల్ అంబాసిడర్‌గా, మహిళల హక్కులపై పోరాడుతుంది.
⏩ 1974లో షబానా అజ్మీ నటించిన పరిణయ్ అనే హిందీ చిత్రానికి నర్గీస్ దత్ ఉత్తమ జాతీయ సమైక్యతా చిత్రంగా ఎంపికైంది. 1996లో దీపామెహతా నిర్మించిన 'ఫైర్' సినిమాలో లెస్బియన్ పాత్రలో నటించింది.



గ్రూప్స్ ప్రత్యేకం
ఉద్యమ చరిత్ర

**62. నీ నవ్వుల తెల్లదనాన్ని నాగమల్లి అనే పాటను ఎవరు రచించారు?**
ఎ) చంద్రబోస్ బి) సుద్దాల అశోక్ తేజ్
సి) శంకర్ డి) చక్రి

**జవాబు : ఎ**

**వివరణ – చంద్రబోస్**
⏩ జయశంకర్ భూపాలపల్లి జిల్లా, చల్లగరిగ గ్రామంలో జన్మించాడు. తాజ్‌మహల్ సినిమాతో పాటల రచయితగా పరిచయం అయ్యాడు.
⏩ ఇతను రచించిన నీ నవ్వుల తెల్లదనాన్ని నాగమల్లి (ఆది) అనే పాటకు నంది అవార్డు లభించింది. కనిపెంచిన మా అమ్మకే (మనం) అనే పాటకు ఫిల్మ్ ఫేర్ అవార్డ్ అందుకున్నారు.

**63. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. నక్సల్‌బరీ అనే గ్రామ జనాభాలో అత్యధికులు సంథాల్ గిరిజనులు, గిరిజన రైతాంగాన్ని స్థానిక భూస్వాములు అధియార్ పద్ధతి కింద దోపిడీ, పీడనలకు గురిచేసేవారు
2. 1967లో పశ్చిమ బెంగాల్‌లో డార్జిలింగ్ జిల్లా సిలిగురి ప్రాంతంలోని నక్సల్బరీ గ్రామంలో ఆనాటి సీపీఐ(ఎం) పార్టీ నాయకుడైన చారుమజుందార్ మార్గదర్శకత్వంలో, కానుసన్యాల్ ప్రత్యక్ష నాయకత్వంలో రైతాంగ తిరుగుబాటు జరిగింది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : సి**

**వివరణ –** నక్సల్‌బరీ పోరాటం నేపథ్యం భారతదేశంలో నక్సలైట్ ఉద్యమం ప్రారంభం కావడానికి చాలా కారణాలు ఉన్నాయి.
⏩ స్థానిక, జాతీయ, అంతర్జాతీయ అంశాల కారణంగా నక్సలైట్ అనే పదం 1967 నుంచి వాడుకలోకి వచ్చింది. 1967లో పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లా సిలిగురి ప్రాంతంలోని నక్సల్‌బరీ గ్రామంలో నాటి సీపీఐ(ఎం) పార్టీ నాయకుడైన చారుమజుందార్ మార్గదర్శకత్వంలో, కానుసన్యాల్ ప్రత్యక్ష నాయకత్వంలో రైతాంగ తిరుగుబాటు జరిగింది.
⏩ ఈ నక్సల్‌బరీ అనే గ్రామ జనాభాలో అత్యధికులు సంథాల్ గిరిజనులు, గిరిజన రైతాంగాన్ని స్థానిక భూస్వాములు (జోతేదార్లు) అధియార్ పద్ధతి కింద దోపిడీ, పీడనలకు గురిచేసేవారు.
⏩ దాదాపు తెభాగా పోరాటం నాటి నుంచి రైతాంగ చైతన్యం ఏదో ఒక స్థాయిలో ఉంటూ వచ్చిన ఈ గ్రామం 1967, మార్చి 3న ఒక విశిష్టమైన చర్యకు సాక్షిగా నిలిచింది. ఆ రోజున నక్సల్‌బరీలోని ఒక జోతేదార్ పంట పొలాన్ని రైతులు ఆక్రమించుకొని, చుట్టూ ఎర్ర జెండాలు పాతి పంటను స్వాధీనం చేసుకున్నారు.

**64. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 1949లో చైనాలో మావో నేతృత్వంలో కమ్యూనిస్ట్ పార్టీ ప్రభుత్వం ఏర్పడింది
2. మావో నేతృత్వంలోని కమ్యూనిస్ట్ పార్టీ తెలంగాణ సాయుధ పోరాటాన్ని భారతదేశంలో ప్రజల ప్రజాస్వామ్య స్థాపనకు ప్రథమ ప్రయత్నంగా పేర్కొంది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : సి**

**వివరణ –** కమ్యూనిజం సిద్ధాంతం ప్రకారం 'దోచుకునే వారికి వ్యతిరేకంగా దోపిడీకి గురైనవాడు తిరగబడుతాడు' ఈ సిద్ధాంతాన్ని భారత కమ్యూనిస్ట్ పార్టీ పరిపూర్ణంగా విశ్వసించింది.
⏩ ఈ సిద్ధాంతం ప్రకారం తెలంగాణ ప్రాంతంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో 1946–51 వరకు నడిచింది.
⏩ 1949లో చైనాలో మావో నేతృత్వంలో కమ్యూనిస్ట్ పార్టీ ప్రభుత్వం ఏర్పడింది. మావో నేతృత్వంలోని కమ్యూనిస్ట్ పార్టీ తెలంగాణ సాయుధ పోరాటాన్ని భారతదేశంలో ప్రజల ప్రజాస్వామ్య స్థాపనకు ప్రథమ ప్రయత్నంగా పేర్కొంది.

**65. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 1936లో ఆంధ్ర ప్రాంతంలో కాకినాడలో పుచ్చలపల్లి సుందరయ్య భారత కమ్యూనిస్ట్ పార్టీని ఏర్పాటు చేశారు
2. తెలంగాణ ప్రాంతంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో 1946–51 వరకు నడిచింది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : సి**

**వివరణ –** 1925, డిసెంబర్ 26న భారత కమ్యూనిస్ట్ పార్టీని భారతదేశంలో పునఃనిర్మించడానికి ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో సమావేశం నిర్వహించారు.
⏩ ఈ సమావేశంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ కార్యదర్శిగా ఎస్‌వీ ఘాటేని ఎన్నుకున్నారు. 1936లో ఆంధ్రా ప్రాంతంలో కాకినాడలో పుచ్చలపల్లి సుందరయ్య భారత కమ్యూనిస్ట్ పార్టీని ఏర్పాటు చేశాడు.
⏩ 1940లో హైదరాబాద్‌లో రావినారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మఖ్దూ మొహియొద్దీన్ దేవులపల్లి వెంకటేశ్వరరావులు భారత కమ్యూనిస్ట్ పార్టీని స్థాపించారు.
⏩ కమ్యూనిజం సిద్ధాంతం ప్రకారం దోచుకునే వారికి వ్యతిరేకంగా దోపిడీకి గురైనవాడు తిరగబడుతాడు. ఈ సిద్ధాంతం ప్రకారం తెలంగాణ ప్రాంతంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో 1946–51 వరకు నడిచింది.

**66. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. భారత కమ్యూనిస్ట్ పార్టీ 1965లో రెండుగా చీలింది
2. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ కార్యదర్శి ఎస్ ఎ డాంగే. ఈ పార్టీ రష్యా కమ్యూనిజాన్ని సమర్థించింది
3. సీపీఐ(ఎం) పార్టీ కార్యదర్శి పుచ్చలపల్లి సుందరయ్య. ఈ పార్టీ చైనా కమ్యూనిస్ట్ పంథాను సమర్థించింది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1, 2 సరైనవి బి) 2, 3 సరైనవి
సి) 3 సరైనది డి) 1, 2, 3 సరైనవి

**జవాబు : బి**

**వివరణ –** ఈ పరిణామాల క్రమంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ 1964లో రెండుగా చీలింది
1. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా
2. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ(ఎం))
⏩ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ కార్యదర్శి ఎస్ ఎ డాంగే. ఈ పార్టీ రష్యా కమ్యూనిజాన్ని సమర్థించింది. ఏపీ కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు కూడా రెండుగా చీలిపోయారు. ఇందులో రావినారాయణరెడ్డి, రాజేశ్వరరావులు సీపీఐను సమర్థించి అందులోనే కొనసాగారు.
⏩ సీపీఐ(ఎం) పార్టీ కార్యదర్శి పుచ్చలపల్లి సుందరయ్య. ఈ పార్టీ చైనా కమ్యూనిస్ట్ పంథాను సమర్థించింది. ఇందులో ఏపీ నుంచి పుచ్చలపల్లి సుందరయ్య, బసవ పున్నయ్యలు కొనసాగారు.

**67. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. భూములను ఆక్రమించిన భూస్వామి వారి భూమిలోనే వారితో వెట్టి చాకిరీ చేయించేవారు. వెట్టి చేసేవారిని కంబారీలు అంటారు
2. వెట్టి చాకిరీ, వ్యాపారులు ఆగడాలు అరికట్టడానికి 1958లో గిరిజన రైతు కూలీ సంఘాన్ని మేడిద రాములు అనే అధ్యాపకుడు ప్రారంభించాడు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు

**జవాబు : సి**

**వివరణ –**
⏩ భూములను ఆక్రమించిన భూస్వామి వారి భూమిలోనే వారితో వెట్టి చాకిరీ చేయించేవారు. వెట్టి చేసేవారిని కంబారీలు అంటారు.
⏩ ఈ వెట్టిచాకిరీ, వ్యాపారుల ఆగడాలు అరికట్టడానికి 1958లో గిరిజన రైతు కూలీ సంఘాన్ని మేడిద రాములు అనే అధ్యాపకుడు ప్రారంభించాడు.
⏩ ఈయన ఎక్కువ కాలం నడపలేకపోయారు. దీంతో వెంపాటపు సత్యం, ఆదిభట్ల కైలాసం అనే ఇద్దరు ఉపాధ్యాయులు ఉద్యమాన్ని అందుకొని గిరిజనుల పక్షాన నిలిచారు.

**68. ఉద్యమ నేపథ్యంలో ఏర్పడిన సంస్థలు కాలాను క్రమంలో అమర్చండి.**
1. విప్లవ రచయితల సంఘం
2. జన నాట్య మండలి
3. ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్ యూనియన్ – పీడీఎస్‌యూ
4. రాడికల్ విద్యార్థి సంఘం
ఎ) 1, 2, 3, 4 బి) 4, 3, 2, 1
సి) 1, 2, 4, 3 డి) 4, 3, 1, 2

**జవాబు : ఎ**

**వివరణ –**
1. విప్లవ రచయితల సంఘం (1970, జూలై 4)
2. జన నాట్యమండలి (1971)
3. ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్ యూనియన్ – పీడీఎస్‌యూ (1974)
4. రాడికల్ విద్యార్థి సంఘం (1975)

దొమ్మటి తిరుపతి
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్



## విద్య, ఉద్యోగ సమాచారం

### ఐడెక్స్‌లో...

**డిఫెన్స్ ఇన్నోవేషన్ ఆర్గనైజేషన్ పరిధిలోని ఇన్నోవేషన్ ఫర్ డిఫెన్స్ ఎక్సలెన్స్ (ఐడెక్స్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం మొత్తం ఖాళీలు:** 7
- **పోస్టులు:** డిప్యూటీ ప్రోగ్రామ్ డైరెక్టర్, ప్రోగ్రామ్ మేనేజర్
- **విభాగాలు:** ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, టెక్నాలజీ వాచ్‌టీం
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 25
- **వెబ్‌సైట్:** www.idex.gov.in

### కొచ్చిన్ షిప్‌యార్డ్‌లో...

**కొచ్చిన్ షిప్‌యార్డ్‌లో సూపర్‌వైజరీ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 20
- **పోస్టులు:** ఏఈ, ఏఏవో, అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్, అకౌంటెంట్
- **విభాగాలు:** ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్, మెయింటెనెన్స్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 30
- **వెబ్‌సైట్:** https//cochinshipyard.in

### యంగ్ ప్రొఫెషనల్స్....

**సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 8
- **పోస్టులు:** యంగ్ ప్రొఫెషనల్
- **విభాగాలు:** ఐటీ, ఫైనాన్స్, హెచ్ఆర్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 2
- **వెబ్‌సైట్:** https://www.seci.co.in


### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

- గ్రూప్స్: ఎకానమీ, సైన్స్ అండ్ టెక్నాలజీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# 'కిణ్వనం' ప్రక్రియను కనుగొన్నవారు?

గ్రూప్స్ ప్రత్యేకం
బయాలజీ బిట్స్



**41. కింది వాటిలో శిలీంధ్ర వ్యాధి కానిది?**
1) కొలిటో ట్రిఖమ్ ఫాల్కేటమ్– చెరకు ఎర్రకుళ్లు తెగులు
2) సెర్కోస్పోరా అరాఖిడి కోలా– వేరుశనగ టిక్కా తెగులు
3) స్పెసిలో ధీకా సొరై– వరి కాటుక తెగులు
4) జాంథోమోనాస్ సిట్రి – సిట్రస్ కాంకర్

**42. కింది వాటిలో వైరస్ వ్యాధులను గుర్తించండి.**
1) మశూచి, తట్టు, గవదబిళ్లలు, డెంగీ, మెదడువాపు
2) డిఫ్తీరియా, కోరింతదగ్గు, ధనుర్వాతం, టైఫాయిడ్
3) మలేరియా, బోదకాలు, అమీబియాసిస్
4) గజ్జి, తామర, సోరియాసిస్, ఎగ్జిమా

**43. సరైనది గుర్తించండి.**
1. క్లామిడో మోనాస్, స్పైరోగైరా, డయాటమ్స్– శైవలాలు
2. పెన్సిలిన్, రైజోపస్ ఆస్పరిజిల్లస్– శిలీంధ్రాలు
3. కోకస్, బాసిల్లస్, లాక్టోబాసిల్లస్ – బ్యాక్టీరియాలు
4. స్పైరులినా, ఈడాగానియం, సెంటియం– శైవలాలు
1) 1, 2, 3 2) 2, 3
3) 2, 3, 4 4) 1, 2, 3, 4

**44. 'కిణ్వనం' ప్రక్రియను కనుగొన్నవారు?**
1) రాబర్ట్ కోచ్ 2) లూయీ పాశ్చర్
3) ఎడ్వర్డ్ జెన్నర్ 4) ఫ్లెమింగ్

**45. కింది వాటిలో లూయీ పాశ్చర్‌కు సంబంధించనిది?**
1) క్రిమి సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు
2) రేబిస్‌కు వ్యాక్సిన్ కనుగొన్నాడు
3) సూక్ష్మజీవులను మరిగించడం ద్వారా చంపవచ్చని నిరూపించాడు
4) ఆంత్రాక్స్ వ్యాధికి టీకాను కనుగొన్నాడు

**46. కింది వాటిలో రొనాల్డ్ రాస్‌కు సంబంధించినది?**
1. మలేరియా సంక్రమించే విధానాన్ని తెలిపినందుకు 1902లో నోబెల్ పురస్కారం లభించింది
2. దోమలు ఫైలేరియాతో పాటు మలేరియాను కూడా మోసుకెళ్తాయనే అంశాన్ని రాస్‌తో పంచుకున్నాడు
3. దోమలు వాటి ఉదరంలో 'కశాభాలు కలిగిన స్పోర్‌లను' మోసుకెళ్తాయని ప్రతిపాదించాడు
4. దోమలను గోధుమ రంగు, బ్రిండిల్డ్, మచ్చల రెక్కల దోమలుగా గ్రూపులు చేశాడు
1) 1, 2 2) 2, 3
3) 3, 4 4) 1, 2, 3, 4

**47. జతపరచండి.**
1. బ్యాక్టీరియా ఎ. ఎయిడ్స్
2. వైరస్ బి. నైట్రోజన్ స్థాపన
3. ఈస్ట్ సి. ఆల్కహాల్ ఉత్పత్తి
4. శిలీంధ్రం డి. యాంటీ బయాటిక్స్
1) 1–బి, 2–ఎ, 3–సి, 4–డి
2) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
3) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
4) 1–ఎ, 2–డి, 3–బి, 4–సి

**48. సూక్ష్మజీవులకు సంబంధించి సరైనది?**
1. సూక్ష్మజీవులను పెరుగు, బ్రెడ్, కేక్‌ల తయారీలో వాడుతారు
2. సూక్ష్మజీవులను ఆల్కహాల్, వెనిగర్‌ల తయారీలో వాడుతారు
3. సూక్ష్మజీవులు వెన్న, ఊరగాయలు ఇతర పదార్థాల తయారీలో ఉపయోగపడతాయి
4. సూక్ష్మజీవులను యాంటీబయాటిక్స్ తయారీలో ఉపయోగిస్తారు
1) 2, 3 2) 1, 2, 3
3) 2, 3, 4 4) 1, 2, 3, 4

**49. ఒకే కటకం ఉన్న శక్తిమంతమైన సూక్ష్మదర్శినిని కనుగొన్నవారు?**
1) జకారియస్ జాన్సన్
2) ఆంథోనివాన్ లీవెన్‌హుక్
3) రొనాల్డ్ రాస్
4) పాట్రిక్ మాన్సన్

**50. నేరుగా కంటితో చూడగల బ్యాక్టీరియం ఏది?**
1) థియోమార్గరీటా నమీబియన్సిస్
2) క్లాస్ట్రీడియం బోట్యులిజం
3) పెన్సీలియం నొటేటమ్
4) సెర్కోస్పోరా అరాఖిడి కోలా

**51. కింది వాటిలో సరికానిది?**
1) నిస్సేరియా గనేరియా – గనేరియా
2) ట్రెపోనియా పాల్లిడమ్ – సిఫిలిస్
3) క్లాస్ట్రీడియమ్ బొట్యులినం – బొట్యులిజం
4) డిప్లోకాకస్ న్యుమోనియే – లెప్రసీ

**52. కింది వాటిలో సరైనది?**
1. వరి బ్లైట్ తెగులు – జాంథోమోనాస్ ఒర్జైజ
2. సిట్రస్ కాంకర్ – జాంథోమోనాస్ ఆక్సినోపోడిస్ పీవీ సిట్రి
3. ఆపిల్ క్రేన్‌గాల్ తెగులు– అగ్రో బ్యాక్టీరియమ్ ట్యుమిఫేసియన్స్
4. చెరకు ఎర్రకుళ్లు తెగులు– కొలిట్రోట్రైఖమ్ ఫాల్కేటమ్
1) 1, 2, 3 2) 2, 3, 4
3) 1, 2, 3, 4 4) ఏదీకాదు

**53. సూక్ష్మజీవులను ఉపయోగించి శిలల ద్వారా యురేనియం లాంటి లోహాలు నిష్కర్షణ చేయడాన్ని ఏమంటారు?**
1) బయో స్పెన్సింగ్
2) బయో మైనింగ్
3) బయో డేటింగ్
4) బయో రైమింగ్

**54. విషపూరిత కాలుష్య కారకాలను గుర్తించడంలో సూక్ష్మజీవులను ముఖ్యంగా బ్యాక్టీరియాల డీఎన్ఏ అనుఘటకాలను వేటిగా ఉపయోగిస్తారు?**
1) బయో స్పెన్సర్స్
2) బయో డిటెక్టర్స్
3) బయో డిఫైనర్స్
4) బయో పొల్యూటెంట్స్

**55. జతపరచండి.**
1. కాంతి స్వయం పోషితాలు ఎ. క్రోమేషియమ్, క్లోరోబియమ్
2. రసాయన స్వయం పోషితాలు బి. జాంథోమోనాస్, సాల్మోనెల్లా
3. కాంతి పర పోషితాలు సి. నైట్రోబాక్టర్, బెగ్గియోటా
4. రసాయన పర పోషితాలు డి. రోడో స్పైరిల్లమ్, రోడో సూడోమోనాస్
1) 1–ఎ, 2–సి, 3–డి, 4–బి
2) 1–బి, 2–డి, 3–సి, 4–ఎ
3) 1–సి, 2–డి, 4–బి, 3–ఎ
4) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి

**56. గంగానదిని పరిశుభ్రం చేసే బ్యాక్టీరియా?**
1) డెల్లో విబ్రియో బ్యాక్టీరియోవోరస్
2) బెగ్గియోటా
3) క్రోమేషియమ్ 4) క్లోరోబియమ్

**57. కింది వాటిలో ఏ రకమైన బ్యాక్టీరియాలు అసేంద్రియ పోషకాల పునఃచక్రీయంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి?**
1) కాంతి స్వయం పోషితాలు
2) రసాయన స్వయం పోషితాలు
3) కాంతి పర పోషితాలు
4) రసాయన పర పోషితాలు

**58. సూక్ష్మజీవ శాస్త్ర పితామహుడు?**
1) లిన్నేయస్ 2) లూయీ పాశ్చర్
3) లీవెన్‌హుక్ 4) విట్టేకర్

**59. మానవుడి పేగుల్లో నివసించే బ్యాక్టీరియా?**
1) డెల్లోవిబ్రియో 2) క్లోరోబియమ్
3) రోడో స్పైరిల్లమ్
4) ఎశ్చరీషియా కోలై

**60. బ్యాక్టీరియాకు ఆ పేరు పెట్టిన శాస్త్రవేత్త?**
1) ఎహ్‌రెన్ బర్గ్ 2) లూయీ పాశ్చర్
3) లీవెన్ హుక్ 4) కాచ్

**61. జతపరచండి.**
1. ఒక జత కణాలు ఎ. డిప్లోకోకస్
2. నాలుగు కణాల గుంపు బి. టెట్రాకోకస్
3. క్రమరహిత పద్ధతిలో కణాలు సి. స్టాఫిలోకోకై
4. ఒకే వరుసలో గొలుసు వంటి కణాలు డి. స్ట్రెప్టోకోకస్
1) 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
2) 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
3) 1–డి, 2–బి, 3–ఎ, 4–సి
4) 1–సి, 2–బి, 3–ఎ, 4–డి

**62. కింది వాటిలో సరికానిది?**
1) కణానికి ప్రతి కొన వద్ద ఒక కశాభం ఉంటుంది– ద్విధ్రువ తంతుకం
2) కణానికి ఒక ధ్రువం వద్ద రెండు అంతకంటే ఎక్కువ కశాభాలు ఉంటాయి–బహుతంతుకం
3) కశాభాలు కణ ఉపరితలం అంతటా ఉంటాయి– పరితంతుకం
4) ఒకే ఒక ధ్రువ కశాభం ఉంటుంది– శూన్య తంతుకం

**63. కింది వాటిలో సరికానిది?**
1) సంయుగ్మాన్ని లెదర్‌బర్గ్, టాటమ్‌లు ఎశ్చరీషియా కోలిలో పరిశీలించారు
2) జన్యు పరివర్తనను ఫ్రెడరిక్ గ్రిఫిత్ న్యుమోనియాలో కనుగొన్నాడు
3) జన్యు వాహనాన్ని లెదర్‌బర్గ్, జిందర్‌లు సాల్మొనెల్లా టైఫిమ్యూజియమ్‌లో కనుగొన్నారు
4)1, 2, 3 జన్యు పదార్థ వినిమయానికి సంబంధించినవి కావు

**64. పొగాకు మొజాయిక్ వ్యాధిపై అధ్యయనం చేసినవారు?**
1) మార్టినస్ బైజరింక్
2) డిమిత్రి ఐవనోస్కీ
3) ఫ్రెంకెల్ కన్‌రాట్
4) డబ్ల్యూఎఫ్. స్టాన్లీ

**65. టీఎంవీలో జన్యు పదార్థం ఆర్ఎన్ఏ అని నిర్ధారణ చేసినవారు?**
1) ఫ్రెంకెల్ కన్‌రాట్
2) డబ్ల్యూఎం స్టాన్లీ
3) బైజరింక్ 4) ఐవనోస్కీ

**66. ఐసీటీవీలో ఉన్న మూడు వర్గీకరణ స్థాయిలు ఏవి?**
1) కుటుంబం, ప్రజాతి, జాతి
2) వర్గం, ప్రజాతి, జాతి
3) విభాగం, ప్రజాతి, జాతి
4) తరగతి, ప్రజాతి, జాతి

**67. బ్యాక్టీరియమ్‌లను ఆశించే వైరస్‌లను ఏమంటారు?**
1) ఫాగో ఫేజ్‌లు 2) ఆగ్రా ఫేజ్‌లు
3) బ్యాక్టీరియో ఫేజ్‌లు
4) వైరస్ ఫేజ్‌లు

**68. కాప్సోమియర్‌లు అనే ప్రొటీన్ ఉప ప్రమాణాలతో ఏర్పడి, జీనోమ్‌కు రక్షణ, వైరస్‌కు ఆకారాన్ని ఇచ్చే నిర్మాణం?**
1) కాప్సిడ్ 2) డీఎన్ఏ
3) ఘోస్ట్ 4) జీనోమిక్ నకళ్లు

**69. వైరస్ వల్ల సంక్రమణ జరిగే కణంలో వైరస్ కనిపించే వరకు మధ్యగల కాల వ్యవధిని ఏమంటారు?**
1) విచ్ఛిన్న దశ 2) గుప్త దశ
3) గ్రహణ దశ 4) అంత్య దశ

**70. ఒక కణం నుంచి నూతనంగా తయారై విడుదలయ్యే ఫేజ్ రేణువుల సంఖ్యను ఏమంటారు?**
1) కణ పరిమాణం
2) పగిలే పరిమాణం
3) పగలని పరిమాణం
4) కణ సంఖ్యా పరిమాణం

**71. ఐర్లాండ్ దేశంలో కరువు సంభవించడానికి కారణమైన సూక్ష్మజీవి ఏది?**
1) వైరస్ 2) బ్యాక్టీరియా
3) శిలీంధ్రం 4) శైవలం

**72. క్యాన్సర్‌ను కలుగజేసే వైరస్‌లు?**
1) ఆంకోజెనిక్ వైరస్‌లు
2) కార్సోనిక్ వైరస్‌లు
3) క్యాన్సరోజెనిక్ వైరస్‌లు
4) సార్సెనిక్ వైరస్‌లు

**73. కింది వాటిలో సరైనది?**
1) విరులెంట్ ఫేజ్‌లు లైటిక్ చక్రం ద్వారా ప్రతికృతిని జరుపును
2) టెంపరేట్ ఫేజ్‌లు లైసోజెనిక్ చక్రం ద్వారా ప్రతికృతిని అనుసరిస్తాయి
3) 1, 2 సరైనవి
4) 1, 2 సరికానివి

**74. కింది వాటిలో ప్రియాన్‌లు కలిగించని వ్యాధి?**
1) మ్యాడ్ కౌ వ్యాధి– ఆవు
2) స్క్రాపి వ్యాధి – గొర్రె
3) క్రట్జ్ ఫెల్డ్ జాకబ్ వ్యాధి – మానవుడు
4) మొప్పకుళ్ల వ్యాధి – వైరస్

**79. కింది వాటిలో సరైనది?**
1. 1983–ల్యూక్ మాంటగ్నాయర్–ప్యారిస్– HIV
2. 1984– రాబర్ట్‌గాలో–అమెరికా– HIV
3. 1986– ఏప్రిల్–చెన్నై– HIV
4. 1986– మే–చెన్నై–AIDS
1) 1, 2 2) 2, 3, 4
3) 2, 3 4) పైవన్నీ సరైనవే

**76. టీఎంవీ వైరస్‌ను స్ఫటికీకరణ చేసిన శాస్త్రవేత్త?**
1) డబ్ల్యూఎం స్టాన్లీ
2) ఫ్రెంకెల్ కన్‌రాట్
3) మార్టినస్ బైజరింక్
4) ఐవనోస్కీ

**77. కింది వాటిలో సరైనది(వి)?**
1. DNA– డీ ఆక్సీరైబోస్ న్యూక్లియర్ ఆసిడ్
2. RNA– రైబోస్ న్యూక్లియర్ ఆసిడ్
3. ICTV– ఇంటర్నేషనల్ కమిటీ ఆన్ టాక్సానమి ఆఫ్ వైరసెస్
4. AIDS– అక్వైర్డ్ ఇమ్యునో డెఫిషియన్సీ సిండ్రోమ్
1) 1, 2 2) 1, 2, 4
3) 2, 4 4) 1, 2, 3, 4

**78. మీజిల్స్ వైరస్‌లో తొడుగు ఏ పదార్థంతో నిర్మితం అవుతుంది?**
1) గ్లైకో ప్రొటీన్
2) కాల్షియం కార్బొనేట్
3) పాలీ హైడ్రేట్స్ 4) ఖైటిన్

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 41. 4 | 42. 1 | 43. 4 | 44. 2 |
| 45. 3 | 46. 4 | 47. 1 | 48. 4 |
| 49. 2 | 50. 1 | 51. 4 | 52. 3 |
| 53. 2 | 54. 1 | 55. 1 | 56. 1 |
| 57. 2 | 58. 3 | 59. 4 | 60. 1 |
| 61. 1 | 62. 4 | 63. 4 | 64. 2 |
| 65. 1 | 66. 1 | 67. 3 | 68. 1 |
| 69. 2 | 70. 2 | 71. 3 | 72. 1 |
| 73. 3 | 74. 4 | 75. 4 | 76. 1 |
| 77. 4 | 78. 1 | | |

శ్రీనాథ్
విషయనిపుణులు
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్